క్లుప్తంగా

ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

దేవరకొండ: విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను నిర్దేచుకోవాలని దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమావత్ రవి అన్నారు.బుధవారం కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్‌కంప్యూటర్ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేరీర్ గైడెన్స్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని విద్యార్థులు జీవితంలో స్థిరపడాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శారదాదేవి,బాల,సురేషవిద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు, బెల్ట్‌లు పంపిణీ



విద్యార్థులను అభినందిస్తున్న స్కూల్ యాజమాన్యం

మిర్యాలగూడ టౌన్: సీనియర్ కరాటే కోచ్ కె. శ్రీధర్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని కార్నర్ స్టోన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో కరాటే శిక్షకుడు సీహెచ్ కళ్యాణ్ విద్యార్థులకు కరాటే పోటీపై పరీక్షలను నిర్వహించారు. స్కూల్ స్టడీతో పాటు కరాటే శిక్షణ ఎలా ఉంటుందనే విషయంపై నిర్వహించిన పరీక్షల్లో కార్నర్ స్టోన్ స్కూల్ విద్యార్థులు ఎల్లో బెల్ట్‌ను సాధించారు. బెల్ట్‌లను సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, ఎల్లో బెల్ట్‌లను అందజేశారు.

ఆర్థికసాయం అందజేత



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న పాదూరి శశిధర్‌రెడ్డి

వేములపల్లి: మండలంలోని మొల్కపట్నం గ్రామంలో చిలకల పుల్లమ్మ అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి రూ.10వేలను, బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పేరెల్లి నగేష్ రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. అనంతరం మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో చిలకల సైదులు, బొమ్మగాని ఎల్లయ్య, రెమడాల భిక్షం, కందిమళ్ల పాపిరెడ్డి, బారి పాండు, లింగయ్య, కరుణాకర్, మంగమ్మ, సోమయ్య, పెదసైదులు, భాస్కర్, సూరి, నర్సయ్య, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

పెంటయ్య మృతి బాధాకరం



నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

చింతపల్లి : మండల పరిధిలోని సాయిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు యాచారం పెంటయ్య మృతి బాధాకరమని సీపీఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య అన్నారు. బుధవారం సాయిరెడ్డిగూడెంలో పెంటయ్య మృతదేహానికి ఎర్ర జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పంబలి శంకర్, కుర్మేటి కృష్ణయ్య, ఐతపాక సైదులు, రామకృష్ణ, అబ్బయ్య తదితరులున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి



దేవరకొండలో ఉచిత సమ్మర్ క్యాంప్ ప్రారంభిస్తున్న ఎన్‌వీటీ

దేవరకొండ: దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత సమ్మర్ క్యాంపులను విద్యార్థులు,చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ కోరారు.బుధవారం పట్టణంలోని అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన ఉచిత సమ్మర్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.సమ్మర్ క్యాంపులో భాగంగా డ్యాన్స్, కరాటేలో ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎనివాస్‌రెడ్డి,ఉమామహేశ్వర్, పీజేశ్యాంసన్,రాపోలు నిరంజన్,పంతులాల్,తాళ్ల సురేష్, రాజ్‌కుమార్‌రెడ్డి,భాస్కర్, కృష్ణయ్య, సత్యేశ్వర్, రంజాన్‌బేగ్, తది తరులున్నారు.

● వానాకాలంలో జలకళ.. వేసవిలో వెలవెల



చిరుమర్తిలో వర్షాకాలంలో చెక్‌డ్యాం పైనుంచి ప్రవహిస్తున్న పాలేరు వాగు



ప్రస్తుతం ఎండిపోయి రాళ్లు తేలి కనిపిస్తున్న పాలేరు వాగు

మాడుగులపల్లి : నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండలంలో పాలేరు వాగుపై చెక్‌డ్యామ్‌లు గతేడాది వర్షాకాలంలో నిండి మత్తడి పైనుంచి పొంగిపొర్లాయి. వర్షాభావం కారణంగా ఎగువ నుంచి నీరు రాకపోవడంతో ప్రస్తుతం ఎండిపోయి రాళ్లు తేలి వెలవెలబోతున్నాయి. పాలేరు వాగుపై మండలంలోని ఆగామోత్కూర్, బొమ్మకల్, కల్వలపాలెం గ్రామాల వద్ద గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.16 కోట్లు వెచ్చించి చెక్‌డ్యామ్‌లను నిర్మించింది. దీంతో పదికిపైగా గ్రామాల్లో భూగర్భజలాలు పెరిగి కరువు కనుమరుగైంది. ప్రస్తుతం వాగులో ఎక్కడా నీరు లేకపోవడంతో పశువులు, జీవాల పెంపకందారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భూగర్భ జలాలు అడుగంటి బోర్లు కూడా పోయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీఫ్ నాటికి వర్షాలు కురిసి వాగు పారితే పంటలు పండించే పరిస్థితి ఉంటుందని.. లేకుంటే భూములు బీళ్లు వారాల్సిందేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

హక్కుల కోసం కదం తొక్కాలి

● మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ: కార్మికులను ఇబ్బందులపాలు చేసేలా చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే, అఖిల భారత రైతు సంఘం జాతీయ నాయకుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం మేడే సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడూ కార్మికులు ఐక్యంగా ఉండి ప్రాణత్యాగాలు చేసి పోరాటాల ద్వారా 8గంటల పని విధానాన్ని తెచ్చుకున్నారని గుర్తు చేశారు. కాని మోదీ ప్రభుత్వం 8గంటల పని విధానాన్ని రద్దు చేసేందుకు కార్మిక చట్టంలో మార్పు తీసుకొస్తున్నారన్నారు. దాన్ని కార్మికులు అడ్డుకుని పోరాటాలు చేయాలన్నారు. పేదవాడిపై ధరల భారం మోపి జీవనాన్ని కష్టంగా మార్చిన మోదీ ప్రభుత్వాన్ని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు మల్లు గౌతంరెడ్డి, ముడావత్ రవినాయక్, బావండ్ల పాండు, పరుశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, పోలెబోయిన వరలక్ష్మి, ఎండి.అంజాద్, వినోద్ నాయక్, శశిధర్‌రెడ్డి, సైదులు, ఊర్మిల, శ్రీను, రామచంద్ర, రామలింగయ్య, వేణుధర్‌రెడ్డి, బిఎం .నాయుడు పాల్గొన్నారు.

అవినీతిలేని పాలన అందించిన ఘనత మోదీదే



కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న శ్రీదేవిరెడ్డి

దేవరకొండ: దేశంలో గడిచిన పదేళ్లలో అవినీతిలేని పాలన అందించిన ఘనత ప్రధాని నరేంద్రమోదీదేనని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కమ్మంత శ్రీదేవిరెడ్డి అన్నారు.బుధవారం దేవరకొండ పట్టణంలోని సంతోషిమాత కాలనీలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆమె మాట్లాడారు.బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిందన్నారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు.త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు,ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నర్సింహులు,నక్క వెంకటేష్‌యాదవ్,రెడ్డి శంకర్, జిల్దా భాస్కర్,రవి,ఉదయ్, తదితరు లున్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం



మిర్యాలగూడలో మాట్లాడుతున్న కనపర్తి సత్యప్రసాద్



చింతగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న రంజిత్ యాదవ్

మిర్యాలగూడ: పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మిర్యాలగూడ మండల రూరల్ ఇన్‌చార్జి కనపర్తి సత్యప్రసాద్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం గోపసముద్రంలో ఇంటింటికి తిరిగి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి ప్రజలను ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పులి విద్యాసాగర్, నాయకులు కిషన్‌నాయక్, వికాస్ ఉన్నారు.

దేశం అభివృద్ధి చెందాలంటే బీజేపీకి ఓటు వేయండి

మిర్యాలగూడ టౌన్ : దేశం అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందాలంటే బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ సీనియర్ నేత కనపర్తి సత్యప్రసాద్, మండల అధ్యక్షుడు పులి విద్యాసాగర్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం గోపసముద్రం తండాలో బిజెపి ఇంటింటింటి ఎన్నికల ప్రచారాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ కిషన్‌నాయక్, వికాస్ తదితరులున్నారు.

బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి

హాలియా : బీజేపీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం అనుముల మండలంలోని చింతగూడెం గ్రామంలో ఆయన ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో కటికం శేఖర్‌రెడ్డి, మోహన్‌రావు. సైదులు, గుండాల అంజయ్య, సుబ్బయ్య, శ్రీకాంత్, గడ్డం కొండల్, సీతారాములు, కాట్నం శ్రీను, వెంకన్న పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రణాళికతో ఉత్తమ ఫలితాలు

గుర్రంపోడు : పదోతరగతి పరీక్ష ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించడంలో కృషిచేసిన ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులను మండల విద్యాధికారి తరి రాము అభినందనలు తెలిపారు. మండలంలో 268 మంది విద్యార్థులకుగాను 251 మంది ఉత్తీర్ణతతో 93.65 శాతం ఫలితాలు, మూడు పాఠశాలలు నూరుశాతం ఫలితాలు సాధించడం అభినందనీయమని అన్నారు. ప్రత్యేక తరగతులు, ప్రణాళికలు అమలు చేసి వెనుకబడ్డ విద్యార్థులను పోత్సహించడంలో ప్రధానోపాధ్యాయులు కృషి చేశారని అన్నారు.

10వ తరగతి పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

మిర్యాలగూడ టౌన్ : ఇటీవల విడుదలైన 10వ తరగతి పరీక్షల్లో మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మొత్తం 11 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా సాయి కిరణ్‌కు 9.3 జీపీఏ రాగా శివకు 9.0 వచ్చింది. మిగిలిన 9 మంది విద్యార్థులు కూడా మంచి మార్కులను సాధించడంతో వంద శాతం ఫలితాలను సాధించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. పరమేశ్వర్ బుధవారం తెలిపారు.

మెరుగైన వైద్యం అందేలా చూడాలి



మహిళతో మాట్లాడుతున్న డీపీఎంఓ హనీఫ్

మాడుగులపల్లి : పేదలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాల్సిన బాధ్యత ఆరోగ్య సిబ్బందిపై ఉందని డీపీఎంఓ (డిస్ట్రిక్ పారా మెడికల్ ఆఫీసర్) ఎండీ హనీఫ్ అన్నారు. మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించి స్థానికంగా పలువురి ఇళ్లకు వెళ్లి వైద్య సిబ్బంది పనితీరు, అందుతున్న సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజారోగ్య సంరక్షణకు వైద్య ఆరోగ్యశాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే మెరుగైన వైద్యం సాధ్యమని, పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కుష్ఠ వ్యాధి లక్షణాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఆయన వెంట ఎంపీహెచ్‌ఈఓ వెంకటేశ్వర్లు, ఆశవర్కర్లు, ఆరోగ్య సిబ్బంది తదితరులున్నారు.

ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం



గుర్రంపోడులో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జెండావిష్కరణ



మిర్యాలగూడ : ఐఎన్‌టీయూసీ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



దేవరకొండ : మేడే వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్



వేములపల్లిలో జెండా ఎగురవేస్తున్న రంగారెడ్డి



చింతపల్లి సీపీఐ కార్యాలయంలో పతాకం ఆవిష్కరిస్తున్న నాయకులు



హాలియాలో జెండా ఎగురవేస్తున్న సీఐటీయూ జిల్లా నాయకులు జటంగి సైదులు



డిండి: తవక్లాపూర్‌లో మేడే వేడుకల్లో పాల్గొన్న కార్మికులు



నిడమనూరులో మేడే వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్



మిర్యాలగూడలో జెండావిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు



హాలియాలో జెండా ఎగురవేస్తున్న కుందూరు రఘువీర్‌రెడ్డి



కొండమల్లేపల్లిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జెండావిష్కరిస్తున్న కార్మికులు



గుర్రంపోడులో..



పెద్దవూరలో ..



తిరుమలగిరిలో..

అనుమతులు లేకుండా మట్టితోలితే చర్యలు

మిర్యాలగూడ టౌన్ : చెరువుల్లో మట్టిని ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తోలితే కఠిన చర్యలు ఉంటాయని నల్లగొండ మైనింగ్ ఏడీ .జాకబ్ అన్నారు. బుధవారం స్థానికంగా ఇటుకబట్టీల యాజమానులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇటుక బట్టీలను ఏర్పాటు చేయవద్దని, దరఖాస్తులు చేసుకుంటే సహకారం అందిస్తామని తెలిపారు. అదే విధంగా ఇటుక బట్టీల ఏర్పాటు కోసం తప్పని సరిగా రిజిస్ట్రేషన్‌ను చేయించుకోవాలని, చెరువులో నుంచి మట్టిని తోలుకునే సమయంలో బిల్లులు తప్పని సరిగా ఉండాలన్నారు. సమావేశంలో మైనింగ్ ఏజీ బాలు, ఆర్ఐ ఆనంద్, ఇటుక బట్టీల యాజమానులు ప్రభాకర్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, బండారు ప్రసాద్, రమణ, సీతారాంరెడ్డి, మోహన్‌రావు తదితరులున్నారు.

ఓటును తాకట్టు పెట్టుకోవద్దు



ప్రచారం నిర్వహిస్తున్న చొల్లేటి ప్రభాకర్

మిర్యాలగూడ టౌన్ : ఓటును తాకట్టు పెట్టుకోకుండా మంచి వ్యక్తికి ఓటు వేసి గెలిపించాలని నల్లగొండ పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ అన్నారు. బుధవారం మిర్యాలగూడలో కరపత్రాల ద్వారా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను నల్లగొండ లోక్‌సభలో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, మీ ఓటు అనే వజ్రాయుధంతో టెలిఫోన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ఆ హక్కును సారా సీసాకు, డబ్బులకు అమ్ముడు పోకుండా యువకులు, మహిళలు, మేధావులు, రైతులు ఆలోచించి తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

కార్మికులకు ద్రోహం చేస్తున్న కేంద్రం

మర్రిగూడ : కార్మికులకు 8గంటల పని సమయం కల్పించకుండా కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ద్రోహం చేస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున అన్నారు. బుధవారం మేడే సందర్భంగా మండలంలోని శివన్నగూడ, ఇందూర్తితోపాటు మండల కేంద్రంలో సీఐటీయూ జెండాను ఎగురవేసి మాట్లాడారు. సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సహాయ కార్యదర్శి నీలకంఠం రాములు, మైల సత్తయ్య, కొట్టం యాదయ్య, పోలెపల్లి రాములు, పగిళ్ల రామచంద్రం, లపంగి లింగయ్య, ముత్యాలు, నరేష్, వెంకటయ్య పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో సత్తాచాటాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

శాలిగౌరారం: పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీకి చెందిన ప్రతీఒక్కరూ తీవ్రంగా శ్రమించి సత్తాచాటాలని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండలంలోని మాధారంకలాన్ గ్రామంలో గల ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరిగిన బీఆర్‌ఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు వ్యతిరేకతతో ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. బీఆర్‌ఎస్‌పార్టీతో అనేక ప్రయోజనాలు పొందిన నాయకులు అధికార మార్పిడి జరగగానే పార్టీని వీడడం అత్యంత హేయమైన చర్య అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటాన్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు సమష్టిగా ముందుకు సాగుదామన్నారు. సమావేశంలో గుజ్జ యుగంధర్‌రావు, రఘునందన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, సింగిల్‌విండో చైర్మన్ తాళ్ళూరి మురళి, వైస్ ఎంపీపీ కందుల అనిత, చాడ హతీష్‌రెడ్డి, కట్ట వెంకట్‌రెడ్డి, గుండా శ్రీనువాసులు, మామిడి సర్వయ్య, జేరిపోతుల చంద్రమౌళి, గుజిలాల్ శేఖర్‌బాబు, దాసరి నతానియేల్, దుబ్బ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి నేతల పరామర్శ



నివాళులర్పిస్తున్న కుందూరు రఘువీర్‌రెడ్డి

హాలియా : అనుముల మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పంగ మల్లికార్జున్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ బుధవారం కొత్తపల్లి గ్రామంలోని బాధిత నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్ తదితర నేతలు ఉన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

దేవరకొండ: నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను బుధవారం పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు దేవరకొండ సీఐ నర్సింహులు తెలిపారు.దేవరకొండ మండల పరిధిలోని ముదిగొండ గ్రామ శివారులో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి ఇసుక ట్రాక్టర్లను పటుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.